క్లుప్తంగా

మెరుగైన వైద్యానికి 30 పడకల ఆస్పత్రి

- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట: మెరుగైన వైద్యం అందించేందుకే 30 పడకల ఆస్పత్రిని మంజూరు చేయించినట్లు మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో 30 పడకల ఆస్పత్రి మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. దశాబ్దాల కాలంగా ఈ సమస్య పెండింగ్‌లో ఉందని, ఇచ్చిన మాటకు కట్టుబడి మంత్రి కేటీఆర్, హరీశ్‌రావు ఆస్పత్రిని మంజూరు చేశారన్నారు. ఈ ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే మెరుగైన వైద్యం అందనుందని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు, ఎంపీపీ వెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, వైద్యాధికారులు శరణ్య, రమేశ్ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై నిరసన



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

సిరిసిల్లటౌన్: మణిపూర్ ఘటనలపై వామపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అక్కడ ప్రశాంత వాతావరణ పరిస్థితులను కల్పించడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వామపక్షాల నేతలు ఆరోపించారు. సభ్య సమాజం తలదించుకునే సంఘటనలు, విధ్వంసం, హింసాత్మక ఘటనపై సర్కారు స్పందించకుండా ఉండటం ఏంటని ప్రశ్నించారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేపట్టగా సీపీఐ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మణిపూర్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు పంతం రవి, కడారి రాములు, మంచికట్ల రమేశ్, సీపీఎం నాయకులు మూశం రమేశ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు సూరం పద్మ, కృష్ణవేణి, మిట్టపల్లి రాజమల్లు, నక్క దేవదాసు, పలువురు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం



చేనేత కార్మికుడిని సన్మానిస్తున్న మల్లేశం

సిరిసిల్లటౌన్: చేనేత కార్మికుడిగా యాభై ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో సిరిసిల్లకు చెందిన ప్రముఖ నేతకారుడు గుంటుకు మల్లేశం స్వర్ణోత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చేనేత వృత్తిలో కొనసాగుతున్న కార్మికులను మంగళవారం స్థానిక కౌన్సిలర్ రాపెల్లి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా సన్మానించారు. చేనేతకారుల నైపుణ్యాలు వెలుగు తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు గుంటుకు కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘సెస్’ నెత్తిన బకాయిల బండ

- రూ.6.52 కోట్ల బకాయిలు
- ముస్తాబాద్‌లోనే రూ.కోటి బిల్లుల పెండింగ్
- కమర్షియల్ కనెక్షన్లదీ అదే దారి
- స్పెషల్ డ్రైవ్‌లోనూ లక్ష్యం చేరని వసూళ్లు



ముస్తాబాద్ సెస్ భవన్

ముస్తాబాద్: నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించే సెస్ సంస్థకు బకాయిలు గుదిబండగా మారాయి. పెరుగుతున్న నిర్వహణ వ్యయానికి తోడు, పెండింగ్ బిల్లుల వసూళ్లు సెస్ అధికారులకు, సిబ్బందికి తలనొప్పి వ్యవహారంగా మారింది. నోటీసులు ఇచ్చిన మరి మొండికేసిన వారి కరెంట్ కనెక్షన్లు కట్ చేసిన ఆశించిన స్థాయిలో బకాయిలు వసూళ్లు కావడం లేదని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహకార విద్యుత్ సరఫరా సంస్థ(సెస్) విద్యుత్ పంపిణీ సంస్థకు తెలంగాణ రాష్ట్రంలోనే మంచి పేరుంది. అయితే గృహ వినియోగదారులతోపాటు, కమర్షియల్ విద్యుత్ కనెక్షన్ల వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి.

రూ.కోట్లలో బకాయిలు

ముస్తాబాద్ మండలంలో 22 వేల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో 12 వేల వరకు గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఆరు కేటగిరిల్లో మూడు నెలల క్రితం వరకు రూ.6.52 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఇరవై నాలుగు గంటలు, 365 రోజుల పాటు నిర్విరామంగా విద్యుత్ సరఫరా చేస్తున్న సెస్‌కు బిల్లులు కట్టె తీరిక, ఓపిక లేనట్లు స్పష్టమవుతోంది. వినియోగదారుల డిమాండ్‌కు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా కరెంట్ అందిస్తున్న సెస్ సహకరిస్తేనే బకాయిల నుంచి బయట పడగలదనేది అందరు అనుకునేదే. కేటగిరి 2 కింద ముస్తాబాద్ మండలంలో రూ.52 లక్షలు ఉండడం గమనార్హం. కమర్షియల్ ద్వారా కరెంట్ పొందుతున్న దుకాణాలు, హోటళ్లు, ఫ్యాక్టరీలు, కమర్షియల్ కాంప్లెక్సులు బకాయిలు పడడం విచారకరం. అలాగే పరిశ్రమల్లో రూ.22 లక్షల బకాయిలు ఉండిపోయాయి. అత్యధికంగా వీధిదీపాలు, నీటి సరఫరా విభాగానికి సంబంధించిన బిల్లులు రూ.84 లక్షలు ఉండడంతో సెస్ అధికారులు ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ముఖ్యంగా నీటి సరఫరా, వీధి దీపాలు పంచాయతీలకు సంబంధించినవి. ప్రజా అవసరాలకు వినియోగిస్తున్న కరెంట్‌కు బిల్లులు చెల్లించాల్సిన బాధ్యత ఆయా గ్రామ పంచాయతీలదే.

ప్రభుత్వ కార్యాలయాలదీ అదే తీరు..

ప్రభుత్వ కార్యాలయాల బిల్లులు సైతం పేరుకుపోయాయి. పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పోలీస్ క్వార్టర్లు తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో కొంతమేరకు బకాయిలు ఉండిపోయాయి. పోలీస్ క్వార్టర్లు, పంచాయతీ కార్యాలయాలు బిల్లులు చెల్లిస్తున్నా, మిగతా ప్రభుత్వ కార్యాలయాల్లో బిల్లులు అలాగే వుండిపోతున్నాయి. ఇక రైతువేదికలు, బోరుబావులు, ముఖ్యంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల బిల్లులు అలాగే ఉండిపోతున్నాయి. వీటికి సంబంధించిన బాధ్యులకు నోటీసులు జారీ చేస్తున్న ఎవరు స్పందించడం లేదని సెస్ ఉద్యోగులు అంటున్నారు.

సెస్‌లో విభాగాల వారీగా విద్యుత్ బకాయిలు

గృహ బిల్లులు	రూ.3.68 లక్షలు
కమర్షియల్	రూ.52 లక్షలు
పరిశ్రమలు	రూ.22 లక్షలు
సామిల్స్	రూ.84 వేలు
వ్యవసాయం	రూ. 92 లక్షలు
వీధిదీపాలు, మోటార్లు	రూ.84 లక్షలు
ప్రభుత్వ కార్యాలయాలు	రూ.32 లక్షలు

వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

మండలంలో బకాయిల వసూళ్లకు సెస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఏఈ, లైన్ ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటా వసూళ్లకు సర్వే చేపట్టారు. ఇప్పటికే బకాయిలున్న కేటగిరీలకు నోటీసులు జారీ చేశారు. మొండి బకాయిలున్న కనెక్షన్లను కట్ చేశారు. అయినప్పటికి కొన్ని మొండి బకాయిలు ఉండి పోయాయి.

సెస్‌ను కాపాడుకోవాలి



సహకార రంగంలో గొప్ప సేవలు అందిస్తున్న సెస్‌ను అందరు కాపాడుకోవాలి. సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థను అభివృద్ధి చేయాలి. పంచాయతీ నుంచి ప్రతినెలా రూ.3 లక్షల బిల్లులు చెల్లిస్తున్నాం. బాధ్యతతో బిల్లులు కట్టేలా సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పించాలి. – సుమతి, సర్పంచ్, ముస్తాబాద్

కఠిన చర్యలు తీసుకోవాలి



కరెంట్ బిల్లులు బకాయిలు ఉన్నవారిపై సెస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. సంస్థను కాపాడుకోవాలి. వినియోగదారులకు మంచి సేవలు అందిస్తున్న సెస్‌కు పూర్వ ప్రతిష్ఠను తీసుకురావాలి. అలాగే మెరుగైన సేవలు పొందేలా చూసుకోవాలి. – తోట ధర్మేందర్, పోత్గల్

సకాలంలో చెల్లిస్తే నాణ్యమైన సేవలు



రైతులు, పరిశ్రమలతోపాటు, గృహ వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నాం. ఎవరికి వారు స్వచ్ఛందంగా బిల్లులు చెల్లిస్తే సంస్థ మరిన్ని సేవలను అందిస్తుంది. బకాయిలున్న వారికి ఇప్పటికే మా సిబ్బంది నోటీసులు ఇచ్చారు. మెరుగైన సేవలందించేందుకు సెస్ కృషి చేస్తోంది. – సందుపట్ల అంజిరెడ్డి, డైరెక్టర్

శాంతిభద్రతలు కాపాడండి

- వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు
- దళితబంధు యూనిట్లు ప్రారంభం



ఎమ్మెల్యేతో సమావేశమైన పోలీసు అధికారులు

వేములవాడ: నియోజకవర్గంలో శాంతిభద్రతలను కాపాడాలని, ఇందులో తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే రమేశ్‌బాబు పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం తనను కలిసేందుకు వచ్చిన అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన టౌన్ సీఐ కరుణాకర్, రూరల్ సీఐ కృష్ణకుమార్, ఎస్సైలు మారుతి, అశోక్‌లు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

వేములవాడఅర్బన్: దళితబంధు దళితులకు ఆణిముత్యంలాంటిదని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు అన్నారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన సిరి సెంట్రింగ్ వర్క్స్, చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన మహాలక్ష్మి హైడ్రాలిక్ సర్వీసింగ్ సెంటర్‌ను వేములవాడ పట్టణంలో ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి దశలో 100 యూనిట్ల దళితబంధును పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంభనకు ఈ పథకం ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జెడ్పీటీసీ వాణి, ఎంపీపీ లావణ్య, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, పొన్నాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్లుగా పాతవారికే మళ్లీ ఛాన్స్

- ఇంటర్మీడియెట్ బోర్డు ఉత్తర్వులు జారీ
- ప్రతిభ ఆధారంగా ఎంపిక

సిరిసిల్లకల్చరల్: అతిథి అధ్యాపకులుగా తిరిగి పాత వారినే కొనసాగించేలా ఇంటర్మీడియెట్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. ఏటా ఇదే ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ ఈసారి బోర్డు కమిషనర్ నియామకాల కోసం ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తామంటూ ఆయా జిల్లాల్లో ఉన్న ఖాళీలను కూడా ప్రకటించారు. దరఖాస్తుల స్వీకరణ గత సోమవారంతో ముగిసింది. బుధవారం ఫలితాలు విడుదల అవుతాయని భావించి రాష్ట్రంలోని అతిథి అధ్యాపకులందరూ హైదరాబాద్‌లో ఆందోళనకు దిగారు. దశాబ్ద కాలంగా గెస్టులుగా విధులు నిర్వహిస్తున్న వారిని కాదని, కొత్త నియామకాల ప్రకటన విషయంలో అతిథి అధ్యాపకులు మండిపడ్డారు. ఈ మేరకు కోర్టులో దావా కూడా వేశారు. రాష్ట్ర హైకోర్టు సైతం గెస్టులకు అనుకూలంగా తీర్పునిచ్చింది. హైకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు కూడా స్పందించింది.పాతవారికే తిరిగి అవకాశం కల్పిస్తూ మధ్యాహ్నం ఉత్తర్వులు విడుదల చేసింది. జిల్లాలో గెస్టు లెక్చరర్లుగా పని చేస్తున్న 27 మంది కోర్టు తీర్పుతో ఊపిరి పీల్చుకున్నారు.

ఉరితాళ్లతో నిరసన



ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న కార్మికులు

వీర్నపల్లి: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె మంగళవారంతో 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల కార్మిక సంఘం అధ్యక్షుడు లద్దురి నర్సయ్య మాట్లాడుతూ 20 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం మా కార్మికులపై కనికరం చూపకపోవడం బాధాకరం అన్నారు. కార్మికులు మెడకు ఉరితాళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. మండల ప్రధానకార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చుని..

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలో పంచాయతీ కార్మికులు మంగళవారం మోకాళ్లపై కూర్చుని వినూత్నంగా నిరసన తెలిపారు. సీపీఎం జిల్లా నాయకుడు మూషం రమేశ్ మాట్లాడుతూ 20 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులను రెగ్యులర్ చేసి, వేతనాలు పెంచాలని కోరారు. కార్మిక నాయకులు రేసు రాజయ్య, జక్కుల మహేందర్, ఎస్.శ్రీనివాస్, రాందాస్, నర్సయ్య, దేవేందర్, అంజనేయులు, లక్ష్మి, భారతవ్వ పాల్గొన్నారు.

సమ్మెకు బీజేపీ మద్దతు

చందుర్తి: కార్మికుల చేపట్టిన నిరవధిక సమ్మెకు బీజేపీ నాయకులు మంగళవారం మద్దతును ప్రకటించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పోంచెట్టి రాకేశ్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, ప్రధాన కార్యదర్శి చింతకుంట గంగాధర్ పాల్గొన్నారు.

నేడు ముస్తాబాద్ బంద్

ముస్తాబాద్: న్యాయమైన డిమాండ్ల సాధనకు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ముస్తాబాద్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు పంచాయతీ కార్మికుల సంఘం బాధ్యులు జెల్లి లక్ష్మణ్ తెలిపారు. 20 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించనందుకు నిరసనగా బంద్ తలపెట్టామన్నారు.

ప్రమాదవశాత్తు జారిపడి గీత కార్మికుడికి గాయాలు

గంభీరావుపేట: మండల కేంద్రానికి చెందిన పాపగారి రాజుగౌడ్ అనే గీత కార్మికుడు మంగళవారం ఈత చెట్టుపై నుంచి జారిపడి గాయాలపాలయ్యాడు. గీత పనిలో భాగంగా ఈత వనంలో చెట్టు ఎక్కుతుండగా కాలుజారి కిందపడ్డాడు. లేవలేని స్థితిలో ఉన్న రాజుగౌడ్‌ను తోటి కార్మికులు సిరిసిల్ల ఏరియాసుపత్రికి తరలించారు. రెండుచోట్ల కాలు విరిగినట్లు వైద్యులు తెలిపినట్లు కార్మికులు చెప్పారు. ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

వాటర్‌బాటిళ్ల పంపిణీ

గంభీరావుపేట: మంత్రి కేటీఆర్ బర్త్ డే సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలోభాగంగా స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో 300 మంది విద్యార్థినులకు బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి మంగళవారం వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

రుద్రంగి: మండలంలోని మానాల గ్రామంలో మంగళవారం మండల ప్రజాప్రతినిదులు, అధికారులు కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. జెడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ గంగారాం, మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్



ఎన్నాళ్లీ అవస్థలు

వేములవాడ: వేములవాడ పట్టణంలోని సెస్ కార్యాలయం ముందున్న ప్రధాన రోడ్డును ఇటీవల మిషన్ భగీరథ పైప్‌లైన్ వల్ల డ్యామేజ్ చేయడంతో ఏర్పడిన గుంతను పక్షం రోజులుగా ఇలాగే వదిలేశారు. దీంతో ఇటుగా వచ్చే వాహదారులు, పాదచారులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: అన్వేశ్, మున్సిపల్ కమిషనర్, వేములవాడ
ఫోన్ నెంబర్: 70366 84716

30 పడకల ఆసుపత్రి కోసం నిరసన



నిరసన ప్రదర్శన చేస్తున్న నాయకులు

చందుర్తి: మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించాలని కోరుతూ 10 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం కొనసాగుతున్న చోట మండల బీజేపీ నాయకులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అంతేకాకుండా నూతన మండలాలైనా రుద్రంగి, భీమారం మండల కేంద్రాల్లో 30 పడకల ఆసుపత్రులు నిర్మించి, మండల కేంద్రంలో 10 పడకల ఆసుపత్రి నిర్మించడం ఎంతవరకు సమంజసమని వారు ఎమ్మెల్యే రమేశ్‌బాబును ప్రశ్నించారు. చిన్న మండలాలకు 30 పడకల ఆసుపత్రి మంజూరిచ్చి, పెద్ద మండలమైన చందుర్తికి 10 పడకల ఆసుపత్రి మంజూరు చేయించడం ఎమ్మెల్యే వివక్షకు నిదర్శమని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా 30 పడకల ఆసుపత్రి నిర్మించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోంచెట్టి రాకేశ్, జిల్లా నాయకులు సిరికొండ శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి చింతకుంట గంగాధర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రుద్రంగి: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యులు ప్రభాకర్, అభినయ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు విజయ, దివ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ సమావేశం

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పడిగెల మానస అధ్యక్షతన మంగళవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మానస, ఎంపీడీవో పి.లచ్చాలు, ఎస్‌ఆర్‌పీ రాఘవులు, ఏపీవో నాగరాజు, జేఈ రాజనర్సు, పంచాయతీ కార్యదర్శులు, డీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం లబ్ధిదారుల ఎంపిక

కోనరావుపేట: మండలం కనగర్తిలో ఇళ్ల స్థలాల ఎంపిక కోసం గ్రామపంచాయతీలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో తహసీల్దార్ రవికాంత్ హాజరయ్యారు. గ్రామంలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు ఆహ్వానించగా మొత్తం 97 దరఖాస్తులు రాగా, మొదట ఐదుగురిని, మంగళవారం నిర్వహించిన గ్రామసభలో 12 మందిని ఎంపిక చేశారు. ఇప్పటికీ ఎంపికైన 17 మంది నిరుపేదలను గుర్తించామని, వీరికి 75 గజాల స్థలాన్ని కేటాయించి పట్టా ఇచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. సర్పంచ్ భారతి, ఆర్‌ఐ రాజశేఖర్, కార్యదర్శి కవితారెడ్డి పాల్గొన్నారు.

కుట్టుశిక్షణ సర్టిఫికెట్లు అందజేత

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి డబుల్ బెడ్రూం (కేసీఆర్ నగర్) సముదాయంలో వేసవి కుట్టు శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన యువతులకు మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీరాజం ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో దుర్గాబాయి మహిళా శిశు వికాసం కేంద్రం మేనేజర్ సునంద, కేంద్రం కోఆర్డినేటర్

27న పార్ట్‌టైమ్ టీచర్ల పోస్టులకు డెమో

సిరిసిల్లకల్చరల్: జిల్లాలోని నర్మాల, బోయిన్‌పల్లి, ఇల్లంతకుంట, ముస్తాబాద్, వేములవాడ మండలాల్లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను పార్ట్‌టైమ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ఆ సంస్థ జిల్లా సమన్వయకర్త బి.జాక్వెలిన్ ఒక ప్రకటనలో తెలిపారు. జువాలజీ, మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో టీజీటి, పీజీటీ పోస్టులున్నాయన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ, బీఈడీ విద్యార్హతలున్న ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 26 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన టీజీటీలకు రూ.18,200, పీజీటీలకు 23,400 వేతనం అందజేస్తామని, ఈనెల 27న డెమో తరగతులను చిన్నబోనాలలోని రెసిడెన్షియల్ కళాశాలలో నిర్వహిస్తామన్నారు.

రూఫ్‌టాప్ సోలార్‌పై అవగాహన



కరపత్రం విడుదల చేస్తున్న సర్పంచ్, అధికారులు

గంభీరావుపేట: మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఐకేపీ అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లకు మంగళవారం స్త్రీనిధి, రెడ్‌కో తెలంగాణ ఆధ్వర్యంలో రూఫ్‌టాప్ సోలార్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆసక్తి గల స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకోవడానికి స్త్రీ నిధి ద్వారా సబ్సిడీపై రుణాలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు. సోలార్ ఏర్పాటు చేసుకోవడం వల్ల విద్యుత్ వినియోగం తగ్గించుకోవచ్చునని వివరించారు. అవగాహన కల్పించే విధంగా ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఉపసర్పంచ్ నాగరాజుగౌడ్, ఐకేపీ ఏపీఎం సుదర్శన్, ఐకేపీ సీసీలు లావణ్య, పద్మ, పర్శరాములు, సురేందర్, సీఏలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థులను ఆదుకోవాలి



నూతన కమిటీలకు పత్రాలు అందిస్తున్న రవిగౌడ్

సిరిసిల్లటౌన్: ఉన్నత చదువులు కొనసాగించేలా బీసీ విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రవేశ పెట్టాలని కోరారు. బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామన్నారు. జూనియర్ కళాశాలల్లో సంఘం కమిటీలను ఏర్పాటు చేసి నియామకపత్రాలను అందించారు. కార్యక్రమంలో నాయకులు రుద్ర వీణ, సుజిత్‌కుమార్, రామ్‌చరణ్, హరికృష్ణ, ఖాసీం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సంఘాల సదస్సుకు తరలిరండి



మాట్లాడుతున్న లక్ష్మణ్

ఎల్లారెడ్డిపేట: ఎమ్మార్పీఎస్ అనుబంధాల సంఘాల సదస్సును ఈనెల 27న వేములవాడలో నిర్వహిస్తున్నామని మహజన్ సోషలిస్టు పార్టీ జిల్లా కోఆర్డినేటర్ కానపూరం లక్ష్మణ్ అన్నారు. ఎల్లారెడ్డిపేటలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ చట్టబద్ధతకు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో నిర్వహిస్తున్న సమావేశానికి మందకృష్ణ మాదిగ వస్తున్నారన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాలు, విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు కదిలి రావాలని కోరారు. మణిపూర్‌లో ఆదివాసీలపై జరిగిన దాడి హేయమైన చర్య అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఇన్‌చార్జి నేరెళ్ల శ్రీనివాస్, రాజం, రాజేశ్, రాజయ్య, శంకర్, దేవయ్య, కరుణాకర్, ఉమేశ్ పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి యువజన మండల అధ్యక్షుడిగా వినయ్

తంగళ్లపల్లి: తెలంగాణ జాగృతి యువజన మండల అధ్యక్షుడిగా బద్దెనపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల వినయ్‌కుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం మండల అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు.